శ్రీ యస్ వేమయ్య — అధ్యక్షా, ఇప్పుడు qualification ఏమో లేద న్నారు కాని (బి) భాగములో దేనిని ఆధారంగా చేసుకొని ఇచ్చారు అంటె అదేమీ స్పష్టంగా కన్పడడం లేదు సెప్టెంబరులో ఇచ్చినటువంటి మెంబర్సుకు ఏ ప్రాతి పదిక మీద ఇచ్చారు వాళ్ళకు ఏ శాఖలో experience ఉంటె training ఇచ్చేటటు వంటి తాహతు వాళ్ళకు ఉన్నదో చెప్పగలరా?

శ్రీ వి రంగారెడ్డి - చెప్పానుగదా— ' Those who had experience in public life Public life లో ఎన్ని భాగాలు ఉన్నాయో తమకు తెలియనిది కాదు నాకు తెలియనిది కాదు Public life అంటె, ఉదయంనుంచి సాయంత్రం వరకు మనం అనుదినం గడిపేటటువంటిది అందులో ప్రతిభ Rural development లో గ్రామాభ్యుదయ కార్యక్రమాలలో ఆయనయొక్క అభిరుచి, social srvice సాంఘిక సేవ, sufficient knowledge of the community Development Programme, సమాజికాభివృద్ధి కార్యక్రమాలలో ఆయనకు సమగ్ర మైనటువంటి విజ్ఞానం ఇంతకంటె ఏమి qualifications కావాలి?

శ్రీ ఎస్ వేమయ్య - Public life లో experience ఉన్నవాళ్ళను వేశా మంటే, అది చాలా vague గా కన్పడుతుంది మాకు కావలసినటువంటి వాళ్ళను వేసుకున్నాము అంటె ఫరవాలేదు కాని వాళ్ళకు qualifications లేవు Public life లో experience అంటె అది చాలా vague గా కన్పడడంలేదా? ప్రత్యేకంగా పంచాయితీలలో వాళ్ళకు అనుభవముంటె ఉపయోగంగా ఉంటుంది గాని, public life లో experience అంటె

మిస్టర్ స్పీకర్ - ఉన్నదని చెప్పుతున్నారు ఒక్కొక్కరి గురించి ఒక పెద్ద list ఉన్నది ఒక్కొక్కరిని గురించి ఇప్పుడు examine చేయలేము? ఉన్నది అంటున్నారు Take it for whatever it is worth ఏమి చేస్తాము

శ్రీ బసప మారయ్య (అందోల్) — ఇప్పుడు పంజాబులో ఈ కార్య క్రమం చాలా బాగా జరుగుతున్నదని మా జిల్లానుంచి వెళ్ళిన రామచంద్రారెడ్డి గారు, Advocate గారు చెప్పారు ఇక్కడ 300 G O లు ఉంటె అక్కడ మూడు G O లతో బాగా నడుస్తున్నారని వారు అన్నారు కనుక కనీసం అక్కడికి వచ్చినటువంటి వారినైనా వేసినారా?

శ్రీ వి రంగారెడ్డి — అందరిని పంజాబుకు పంపించలేదు వీళ్ళలో కొంత మంది వెళ్ళిఉంటారు

శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మ Experience లేదు అంటె, experience అనే మాటకు కొలతబద్ద కమిటీలో వారు చెప్పగలరా?

మిస్టర్ స్పీకర్ ఎవరు చెప్పగలరు?

శ్రీ కె యల్ నరసింహారావు (ఎల్లందు-జనరల్) - పంచాయితీ అధ్య క్షులకు training ఇవ్వడమంటె ఒక ఆరు నెలలు తీసుకుపోయి వేస్తే అయిపోతుందన్న మాట పంచాయితీ నిర్వహణకు సంబంధించిన బాధ్యతలను వాళ్ళు ఎట్లా నిర్వ హించుకోవాలా, పంచాయితీ చట్టము, rules ఏమి చెప్పతూ ఉన్నది అనే దానిని వాళ్ళకు వివరించడం, తరువాత వారుఅన్నట్లుగా plan విభాగాన్ని Community development లో జరిగే కార్యక్రమాలను నిర్వహించడం, ఇది అన్నమాట కాని కంభం జిల్లాకు సంబంధించినంతవరకు, ఆ ముగ్గురు సభ్యులు కనీసం పంచాయితీ కమిటీలో సభ్యులుగా ఉండి ఎరుగరు అధ్యక్షులుగా ఉండి ఎరుగరు పోనీ community development కార్యక్రమంలో పాల్గొన్నారా అంటె, అటువంటిది చేసినవాళ్ళు కారు

మరి ఈ పంచాయితీ Training ఇవ్వాలంటె దాంట్లో అనుభవం ఉండాలి కదా మంత్రిగారు అనుభవం ఉండాలి అంటున్నారు కదా ప్రత్యేకంగా B A, M A qualificationsఉండ నవసరం లేదు అంటున్నారుకదా అటువంట ప్పుడు పంచాయితీ training ఇవ్వాలంటె దాంట్లో కొద్ది ప్రత్యక్షానుభవమైన ఉండాలి కదా అటువంటిది లేనివారిని వేశారు కదా దానికి కారణం ఏమిటి? అంతే కాకుండా దీనికి political parties యొక్క applications లేకుండా ఉండే వాళ్ళను వేయడానికి ఏమైనా ప్రభుత్వమువారు ఆలోచన చేశారా?

శ్రీ వి రంగారెడ్డి అవన్నీ ఆలోచించియే వేశాము పంచాయితీలలో అనుభవజ్ఞులు లేరు అంటున్నారు ఎలెక్టెడ్ మెంబరుకే అన్నీ తెలుస్తాయి బయట ఉండేవారికి తెలియదు అంటె, నా అభిప్రాయంలో పంచాయితీ సమితి అధ్యక్షుని కంటె నరసింహారావుగారికి పంచాయితీ పరిపాలనా వ్యవహారం బాగా తెలుసు

అంతమాత్రం చేత అక్కడివారు అనర్హులని చెప్పటానికి వీలుంటుందా? వీరే కాకుండ ఒక D P O ఉంటాడు B D O ఉంటాడు In addition to those people one the e three will be there to give training అందుచేత యిది సమగ్రంగా చేసిన team Act లో ఏమి ఉన్నది గ్రామాలలో ఏమి చేయాలనేది వారి అనుభూతికి తోడ్పడుతుంది

*శ్రీ బి రామారెడ్డి (మైదుకూర్)* — ఈ కమిటీలు ఏర్పాటుచేసి ఎన్నిరోజులయినది? ఈ సభ్యులకు ముందు, పంచాయితీ బోర్డు అధ్యక్షులనుంచి, ట్రైనింగులు యివ్వవలసియున్నది ముందే ట్రైనింగు యిచ్చియుంటే ప్రభుత్వ ధనం అన్యాయం కాకుండా ఉండేది ఆ విషయమై మంత్రిగారు సెలవిస్తారా!

*శ్రీ ఎ రంగారెడ్డి* - అన్యాయమని వారు చెబుతున్నారు అన్యాయం ఎక్కడా కనబడిందిలేదు ఈ కమిటీల ద్వారా D P O కు B D O కు కొంత ట్రైనింగు యిచ్చినాము వీరికి యిచ్చే ట్రైనింగు 8 రోజులు ఒక్కొక్క సభ్యునికి రు 50 లకు మించకుండ పరిమితంచేసి యివ్వాలి ఈ డబ్బు కేంద్రప్రభుత్వం యిస్తుంది

*డా ఎ బి నాగేశ్వరరావు (రాజమండ్రి)* - 8 రోజులు ట్రైనింగు యివ్వటానికి వారు ఎన్నాళ్ళు ట్రైనింగు పొందారు?

*మిస్టర్ స్పీకర్* — వారికొక 8 రోజులు చాలదా? ఏదో తంటాలు పడుతున్నారు

### *Trustees to the Temples at Gandavaram Village*

286—

*320 Q—*Sir B Sankarayya [Put by Sri S Vemayya]* — Will the hon Minister for Endowments & Co-operation be pleased to state

(*a*) whether the Commissioner of Hindu Religious & Charitable Endowments appointed the trustees to the temples at Gandavaram village, Kovur taluk, Nellore district,

(*b*) if so the names of the said trustees

(*c*) whether the members of Nellore Area Committee (of Hindu Religious & Charitable Endowments) have been appointed, and

(*d*) if so, the names of the said members?

*The Minister for Endowments and Co operation (Sri K Chandramouli)* —(a) & (b) Yes, Sir The following are the names of the trustees

(1) Sri Vemareddy Srinivasulureddy
(2) Sri Magunta Dasaratharamireddy
(3) Sri Manubolu Venkatakrishna Reddy
(4) Sri Anukul Aswathanarayana
(5) Sri Vami Reddy Subbarama Reddy

(c) & (d) Yes, Sir The following are the names of the members

(1) Sir P Ramachandra Reddy
(2) Sri Tirumaru Krishnareddy
(3) Sri Challa Chenchureddy
(4) Sri Y Ramamurthy
(5) Sri Naga Seshareddy

శ్రీ ఎన్ వేమయ్య — అధ్యక్షా, ఈ మెంబర్సు అంతా ఆ గ్రామానికి సంబంధించిన వారేనా? లేకపోతే వారు ఏ ఏ గ్రామాలలో ఉంటున్నారు

శ్రీ కె చంద్రమౌళి — దీనిలో రెండు రకాలు ఉన్నవి ఏరియా కమిటీ మెంబర్సు ఉన్నారు, ట్రస్టీస్ ఉన్నారు ఏరియా కమిటీస్ డిస్ట్రిక్ట్ వారిగా ఉంటారు

శ్రీ ఎన్ వేమయ్య — ట్రస్టీల సమస్య నేను అడుగుతున్నాను వారు ఆ ఊరి కాపురస్థులేనా లేదా? లేక ఇతర గ్రామాలవారు ఉన్నారా? ఉంటే యితర గ్రామాలవారిని ఎందుకు వేశారు?

శ్రీ కె చంద్రమౌళి — సామాన్యంగా ఆ గ్రామంలో వారినే వేస్తారు అప్పుడప్పుడు ప్రక్క ఊరివారికి, ఎక్కువ interest తీసుకునే వారుంటే వేస్తుంటారు

మిస్టర్ స్పీకర్ — ఆ ఊరివారు కానివారు ఉన్నట్లు వేమయ్య గారికి తెలుసా?

శ్రీ యన్ వేమయ్య — అదే మంత్రిగారిని అడుగుతున్నాను

మిస్టర్ స్పీకర్ - ఇతర ఊళ్ళవారినికూడా వేస్తుంటారని మంత్రిగారు చెప్పారు ఫలానివారు ఉన్నారని స్పష్టంగా తెలిస్తే వేమయ్యగారు అడగవచ్చును. అసలు ఈ ప్రశ్న పంపిన సభ్యులు యిక్కడ లేరు వారికి అటువంటి ఉదాహరణ ఏదైనా తెలిసియుంటే అడిగేవారు

*Executive Officer as the trustee in the Village, Purini*

287—

*321 Q—*Sri B Sankarayya* [*Put by Sri S Vemayya*] —Will the hon Minister for Endowments and Co-operation be pleased to state

(*a*) whether it is a fact that (Sri Jai Rama Reddy) the Executive Officer of the temples of the Duvvur group villages is also the trustee in Nellore district,

(*b*) whether the said trustee of Purini is paying a visit at least once in a month to the said village, and

(*c*) whether any petitions have been received by the Commissioner and Asst Commissioner of Nellore requesting them to appoint in his place another trustee for Purini village?

*Sri K Chandramouli* — (a) Yes, he was He has recently resigned the trusteeship

(b) He paid occasional visits to the temple whenever found necessary

(c) No Sir But Sri Y V Ramanareddy has since been appointed as trustee of the temple

శ్రీ ఎస్ వెమయ్య — అధ్యక్షా, పురిణికి దువ్వూరుకు 20 మైళ్ళ పైన ఉన్నది దువ్వూరులో ఉన్న మనిషి, పురిణి గ్రామంలో ట్రస్టీగా నియమించడం భావ్యమేనా?

శ్రీ కె చంద్రమౌళి —ఆయన ఆ ప్రక్క దేవాలయాలకుకూడ Executive officer గా ఉన్నారు ఆయనను పురిణి దేవాలయానికి టెంపరరీగా appoint చేశారు ఇప్పుడు అక్కడ రమణారెడ్డిగారిని వేశారు

*Provident Fund*

288—

*767 Q—*Sri S Vemayya* Will the hon Minister for Finance and Law be pleased to state

(*a*) whether there are any proposals with the Government to enhance the rate of Provident Fund,

(*b*) if answer to clause (*a*) is in the negative, the reasons therefor, and

(*c*) if answer to clause (*a*) is in the affirmative, when it will be introduced?

*The Minister for Finance and Law (Sri K Brahmananda Reddy)* — (*a*) No

(*b*) The Government consider that the existing rate of Provident Fund is adequate and they see no reason to enhance the same

(*c*) Does not arise

శ్రీ కె వేమయ్య — ప్రావిడెంటుఫండుమీద గవర్నమెంటు యిచ్చే interest, ఇన్స్యూరెన్సు మొదలైన వాటిమీద యిచ్చే రేటుకంటె తక్కువగా ఉన్నది PF మీద ఎందుకు పెంచలేదు?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — తమరు బహుశ కంట్రిబ్యూటరీ ప్రావిడెంటు ఫండు గురించి అడుగుతున్నారా? ఇవి మూడు రకాలున్నవి — General Provident Fund Contributory Provident Fund Contributory Provident Pension Fund అని ఉన్నవి అది increase చేయవలసిన అవసరం లేదు ఇప్పు డున్న ప్రభుత్వ కంట్రిబ్యూషన్ — 6¼% of the emoluments

శ్రీ కె వేమయ్య — ఇప్పుడు యిచ్చే పర్సెంటేజికన్న అదనం యిచ్చే వీలున్నదా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — లేదండి

*Benefits to the Non Graduate L D Cs*

289—

1133 Q —*Sri S Narayanappa [Put by Sri P Rajagopal Naidu]* Will the hon Minister for Finance and Law be pleased to state

(a) whether it is a fact that the benefits contemplated in G O Ms No 126, Finance, dated 21-3-1961 have been extended to the U D Cs and Typists of the Legislature Secretariat on par with the U D Cs and Typists in the Departments of the Secretariat

(b) if so, whether the Government propose to extend the same benefit of the G O 126 to the non-graduate L D Cs of the Legislature Secretariat on the same analogy as in the case of the non-graduate L D Cs in the Secretariat Departments, and

(c) if so, when?

*Sri K Brahmananda Reddy* —(a) Yes

(b) No The higher start of Rs 62/- in the scale of Rs 50-120 has been sanctioned in para 2 (i) of G O Ms No 126 Finance dated 21-3-1961 only to the existing non graduate L D Cs working in the Central Branches of the Secretariat i e, C A S, C D B, C R B etc, as on 1-11-58 as a special case, and it does not apply to non graduate L D Cs working in the Legislature Secretariat

(c) This does not arise

మిస్టర్ స్పీకర్ — ఎందువల్ల, లెజిస్లేచర్‌ను అంత క్రీగంటితో చూస్తున్నారు?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — Higher start of Rs 62/- సెక్రెటేరియేటులో గ్రాడ్యుయేట్సుకు ఉన్నది అయితే Central Branches of the Secretariat C R B మొదలైన వాటిల్లో కొద్ది మంది non graduates (Very few in number) ఉన్నారు వారు, తాము చాల రోజులనుండి అక్కడనే ఉంటున్నామని, తమకుకూడ ఆ ప్రకారం యివ్వమని అడిగితే, వారు చాల కొద్దిమంది యున్నందున యిచ్చాము

మిస్టర్ స్పీకర్ — Whole Government లో వారందరికా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — Non graduates L D Cs కు ప్రతిచోట యిస్తే లెజిస్లేచర్ సెక్రటేరియేట్‌లో యిస్తే Whole Government లో వారందరికీ యివ్వాలి అది లేదు

మిస్టర్ స్పీకర్ — ఎవరికి యిస్తున్నారు?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — సెక్రెటేరియట్‌లో గ్రాడ్యుయేట్స్ యిస్తున్నారు వారికి Rs 62/- start యిస్తున్నారు

శ్రీ ఆర్ బి రామకృష్ణరాజు — Central Branches of the Secretriat, Governors Secretariat లో కూడ non-graduates కు యిస్తున్నారు కదా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — 1-11 58 లోపల సెంట్రల్ బ్రాంచెస్‌లో L D Csగా ఉన్న non graduates కు మాత్రమే యిస్తున్నారు

శ్రీ వి రాజగోపాలనాయుడు — ఇక్కడ discrimination ఉన్నది అది special case అన్నారు వారు graduates కాదు కాబట్టి as a special case సెక్రెటేరియట్‌లో యిచ్చామన్నారు అందువల్ల దానిని లెజిస్లేచర్ సెక్రటేరియట్‌కు extend చేయటానికి అభ్యంతరం ఏమున్నది? ఇక్కడకూడ ఒకరిద్దరికంటె ఎక్కువ ఉండరేమో? వీరికి ఎందుకు extend చేయకూడదు? అంతే

కాకుండా ఆ సెక్రెటేరియట్‌కు, యీ సెక్రెటేరియట్‌కు భేదం ఉన్నదా? ఎందువల్ల? యీ Cadresలో కొంతమందికి special case అని యివ్వటం మిగతావారికి extend చేయకపోవటానికి కారణం ఏమిటి?

మిస్టర్ స్పీకర్ — ఇక్కడకూడ కొద్దిమందే ఉన్నారంటున్నారు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — Non-graduates అయినL D Cs కు యిక్కడ యిస్తే మొత్తం 20 వేల మంది వరకు యివ్వవలసి వస్తుంది ఆ question లేదు

మిస్టర్ స్పీకర్ — అవును అక్కడ ఏమి యిస్తే అది యిక్కడ కూడా యివ్వాలి

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — 1–11–58 లోపల సెంట్రల్ బ్రాంచెస్‌లో ఉన్న కొద్ది మందికి మాత్రమే యీ కన్సెషన్ యివ్వబడింది

మిస్టర్ స్పీకర్ — ఇక్కడకూడ అట్లాగే యివ్వవచ్చు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — ఆ question లేదు

మిస్టర్ స్పీకర్ — మీరు చెప్పిన క్వాలిఫికేషన్సు ఉన్నవారు ఇక్కడ ముగ్గురు నలుగురు కంటె ఎక్కువ ఉండరుగనుక, వారికికూడ ఎక్స్టెండ్ చేసే పోతుందని మా సెక్రటరీగారు అంటున్నారు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — ముగ్గురు నలుగురు అన్న ప్రశ్న కాదండి ఇందులో ఒక ప్రిన్సిపుల్ ఇన్‌వాల్వ్ అయి వుంది

మిస్టర్ స్పీకర్ — ఆ ప్రిన్సిపుల్-లెజిస్లేచర్ సెక్రెటేయరిట్‌ను లోయర్‌గా చూడడమేనా ఏమిటి? అసలు ఆ ప్రిన్సిపుల్‌యే తప్పు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — లోయర్‌గా, హైయర్‌గా చూడటం కాదండి సెక్రెటేరియేట్‌లో ఉన్నవారిని ఇవాళనుండే కాదండి–మొట్టమొదటినుండి ప్రత్యేకంగా చూస్తున్నారు వారి స్కేల్స్ వేరు

మిస్టర్ స్పీకర్ - అంటే– ఈ లెజిస్లేచర్ సెక్రటేరియట్ డిపార్టుమెంటుగా ఉన్నందువల్ల, ఇండిపెండెంట్‌గా లేకపోవటంవల్ల వస్తున్న బాధ అన్నమాట ఇది. ఇది జి ఎ డి క్రింద ఉన్నది ఆఖరుకు మా సెక్రటరీకి ఎయిర్ కండిషన్ రూమ్‌కూడ ఇవ్వలేదు ఎందుకంటే- ఇది డిపార్టుమెంట్‌గా ఉన్నది జి ఎ డి క్రింద ఇది ఉన్నది జి ఎ డి చాలా పవర్‌ఫుల్

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి - జి ఎ డి ఒక విధంగా జి.ఎ.డి లెజిస్లేచర్ సెక్రటేరీకి కూడా ఎయిర్ కండిషన్ రూము యిస్తారు

శ్రీ కె యల్ నరసింహారావు —మన లెజిస్లేచర్ సెక్రటేరియట్‌ను కూడా సెక్రటేరియట్‌గా భావించి, ఇక్కడ ఉన్న ముగ్గురు నలుగురు గుమాస్తాలకుకూడా సెక్రటేరియట్ గుమాస్తాలకు ఇస్తున్న సౌకర్యాలు ఇస్తారా?

మిస్టర్ స్పీకర్ – ఇప్పుడు ఆవిషయం కరస్పాండెన్సులో ఉన్నది

## Implementation of the Norway Scheme of the Deep Water Fishing

290—

*396 Q —*Sri S Vemayya* Will the hon Minister for Municipal Administration, Fisheries and Animal Husbandry be pleased to state

(a) whether the State Government propose to implement the Norway Scheme of Deep Water Fishing,

(b) if so, the places where the Government propose to introduce the said scheme, and

(c) the estimated expenditure for the said purpose?

*Sri M Narasinga Rao* —(a) No, Sir

(b) and (c) —Do not arise

శ్రీ యస్ వేమయ్య — ఈ పథకము చాలా ముఖ్యమైనదని లాభదాయకమైనదని తెలుస్తున్నది ఆ పథకం ఏమిటో పరిశీలించి, అమలు జరిపేటట్లు చూస్తుందా?

శ్రీ ఎం నరసింగరావు నార్వేవారు ఇండియా అంతటా తిరిగి డీప్ వాటర్ ఫిషింగ్ స్కీము కేరళలో పెట్టేదానికి ఒప్పుకొన్నారు అక్కడ అమలు జరుపుతున్నారు మన ఆంధ్రప్రదేశ్‌లో ఆ స్కీము అమలు జరిపే ప్రశ్న లేదని మనవి చేస్తున్నాను

శ్రీ యస్ వేమయ్య – మనకు చాలా సముద్రప్రాంతం ఉన్నది మనకు కావలసిన సంపద-చేపలు వగైరా సముద్రములోనుండి తీయవచ్చును కాబట్టి ఆ స్కీము మన స్టేటులో కూడ అమలు జరిపేటట్లు చూస్తారా?

శ్రీ ఎం నరసింగరావు – అది ఖర్చుతో కూడుకొన్న వ్యవహారం నార్వే వారు 50 పర్సెంట్ భరించి, మిగతా 50 పర్సెంటులో 25 పర్సెంటు స్టేటు గవర్నమెంటు, 25 పర్సెంటు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు భరించి ఆ స్కీమును నడుపుతున్నారు మన ఆంధ్రప్రదేశ్‌లోకూడా పెట్టవలెనని చూశారు [illegible] దానికి ఆఫర్ చేసేవారు మనం కళింగపట్నం, హరిపురం మొదలైన

స్థలాల్లో పెట్టాలనికూడ సూచనలిచ్చాము తర్వాత కెనడా ఆ స్కీముకు డబ్బు ఇచ్చే స్థితిలో లేనట్లు తెల్పటం జరిగింది ఆదీ ఉన్న పరిస్థితి

### *Training to Fishermen*

291—

*701 Q —*Sri S Vemayya* Will the hon Minister for Municipal Administration, Fisheries and Animal Husbandry, be pleased to state

(a) No of fishermen trained by the Government to export the fish in the State to other countries during the years 1958–59, 1959–60 and 1960-61, and

(b) the amount spent for their training?

*Sri M Narasinga Rao* —(a) Nil

(b) Does not arise

శ్రీ ఎస్ వేమయ్య – అటువంటి ట్రయినింగ్ ఇచ్చిస్తే చాలా ఉపయోగ పడుతుంది కాబట్టి ప్రభుత్వం శ్రద్ధగా ఆలోచించి, కొంతమందికి ట్రయినింగ్ ఇప్పిస్తారా?

శ్రీ ఎం నరసింగరావు – ఫిషర్ మెన్‌కు ట్రయినింగ్ సెంటర్ 58లో కాకి నాడలో స్టార్ట్ చేశారు మెకనైజ్డ్ బోట్సు నడపటానికి అక్కడ ట్రయినింగ్ ఇస్తారు ట్రయినింగ్ పొందిన తరువాత వారికి మెకనైజ్డ్ బోట్సు ఇస్తారు

### *City Allowance and Special Pay For Employees of Poultry Farm*

292—

*890 Q —*Sri S Vemayya* Will the hon Minister for Municipal Administration, Fisheries and Animal Husbandry be pleased to state

(a) whether any city allowance is being given to the employees of the "Saroornagar Central Poultry Farm" in Hyderabad '

(b) whether any special pay is being given to these employees, and

(c) if not, the reasons therefor?

*Sri M Narasinga Rao* —(a) & (b) No, Sir

(c) As the Farm is situated outside Municipal limits of Hyderabad, the staff is not eligible for any compensatory

allowance No special pay is also being paid to any of the staff working in the Farms of Animal Husbandry Department except those working in agency areas or unhealthy localities

శ్రీ యస్ వేమయ్య — అధ్యక్షా, సరూర్ నగర్ కూడ మన సిటీకి ఆనుకొనే ఉన్నది అది ముఖ్యమైన సెంటరుగా ఉంటున్నది దానినికూడ సిటీలో భాగంగా తీసుకొని, వారికి సిటీ ఎలవెన్సు ఇవ్వటానికి ఆలోచిస్తారా?

శ్రీ ఎం నరసింగరావు - అది సిటీకి సమీపంలో ఉన్నదిగాని, మున్సిపల్ లిమిట్స్‌లో లేదు అయినా, అక్కడ స్టాఫ్‌కు ఇళ్లు కట్టించి ఇవ్వాలనేది ప్రభుత్వ ఉద్దేశము ఆక్కడ ఉండటానికి అవకాశం లేక, సిటీలో ఉన్నవారికి, సెపరేట్‌గా అలవెన్సు ఇవ్వాలనేది ప్రభుత్వం ఆలోచిస్తున్నది

శ్రీ ఎస్ వేమయ్య – అధ్యక్షా, ఇంకా అక్కడ క్వార్టర్స్ కట్టలేదు చాలా మంది టౌన్‌లో ఉంటున్నారు టౌన్‌లో ఉన్నవారికైనా అలవెన్సు ఇచ్చే విషయం చూస్తారా?

శ్రీ ఎం నరసింగరావు – కంటిన్ జెన్సీ స్టాఫ్‌కు ఆరు రూపాయలచొప్పున అలవెన్సు ఇచ్చేదానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది

### Salaries to the Veterinary Assistant Surgeons at Vinukonda

293—

*913 Q—*Sri Vavilala Gopalakrishnayya* Will the hon Minister for Municipal Administration, Fisheries and Animal Husbandry be pleased to state

(a) whether it is a fact that the Veterinary Assistant Surgeons at Vinukonda, Nidubrolu and Chirala of Guntur district are not given their monthly salaries since last six months, and

(b) if so, why?

*Sri M Narasinga Rao* —(a) The answer is in the affirmative only in respect of the Veterinary Assistant Surgeons, Nidubrolu and Chirala

(b) The period of sanction in the case of Veterinary Assistant Surgeon, Vinukonda expired on 28-2-61 and the Veterinary Assistant Surgeon would have received his salary upto 28-2-61 Further continuance has not been accorded as proposals in the matter are still awaited from the Director Animal Husbandry Proposals from the Director of Animal

Husbandry are awaited in the case of Veterinary Assistant Surgeon, Nidubrolu also Orders have been issued in G O Ms No 1103 Agriculture dated 31-5-61 for the continuance of the post of Veterinary Assistant Surgeon, Cinala from 1-10-60 to 31-5-61

*మిస్టర్ స్పీకర్* — ఉద్యోగాలు ఉండి యివ్వలేదా? అసలు వాళ్ళకు ఉద్యోగాలు ఉండడమూ లేకపోవడమూ అనే Sanction లలో ఆలస్యం అవుతున్నదా? జీతాలు యివ్వలేదు అని అన్నారు దానినిబట్టి sanctionఅయి అంతా పూర్తిఅయినా జీతాలు యివ్వడానికి డబ్బు లేకనో, మరి దేనికో ఆలస్యం జరుగుతున్నది Irregularity మోస్తరుగా అర్థం అవుతున్నది

*శ్రీ యమ్ నరసింగరావు* - డబ్బు లేక కాదు Plan Schemes అన్నీ అట్లానే వున్నాయి ఈ Plan Schemes అన్నీ temporary అంటారు Temporary అంటే ఫలానా date నుంచి ఫలాన date వరకు ఉంటుంది ఆ date వరకే దొరుకుతుంది మళ్ళీ వారికి extension దొరకవలె పొడిగించడంలో ఆలస్యం జరుగుతుంది పొడిగించిన తరువాత వెనకది యిస్తున్నాము

*మిస్టర్ స్పీకర్* — Sanction కావడంలో ఆలస్యం అవుతున్నది

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య* — ఉద్యోగం ఉంటున్నది పని చేస్తున్నారు డబ్బు యివ్వకపోతే ఆ కుటుంబాలు ఎట్లా నడుస్తాయి? అది ఆలోచించవద్దా ?

*మిస్టర్ స్పీకర్* — ఒకసారే యిస్తారు

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య* — అంతవరకు వాడు బ్రతికి ఉంటేగదా యిచ్చేందుకు ఈ లోగా అప్పులు తెచ్చుకుని చాల అవస్థలు పడుతున్నారు అందువల్ల sanction త్వరగా చేయించేటట్లు డబ్బు యిచ్చేటట్లుచేస్తే ఆ families బ్రతుకుతాయి చాలా కష్టపడుతున్నారు

*శ్రీ యమ్ నరసింగరావు* — వారు చెప్పేది నిజమే అయిదు మాసాల వరకు వారికి జీతాలు దొరకకపోతే చాల కష్టం. Proformas ఏవో ఉన్నాయి అవి వ్రాసి ఆ officer పంపడంలో పొరపాటు చేస్తారు నేను ఇక్కడికి వచ్చేవరకి సరిగా లేవు అంటారు Bills పంపిస్తే A G reject చేస్తారు వీటన్నిటివల్ల ఆలస్యం అవుతుంది అయినప్పటికీ యివన్నీ త్వరలోనే జరగడానికి Director of Animal Husbandry ని పిలిపించి ఆలస్యం జరగకుండా చూడవలసిందని చెప్పేవాను

*శ్రీ ఎ బి నాగేశ్వరరావు* — G O. ఫలానప్పుడు expire అవుతుందని గవర్నమెంటుకు తెలుసు ఆ G O expire కాకముందు ఆ officer ను

చేయించగా లేదా అనేది తెల్సుకోకుండా ఆ ఉద్యోగిని జీతం లేకుండా నాలుగు నెలలు మూడు నెలలపాటు చేస్తుంటే ఆ కుటుంబాలు ఎలా పోషింపబడతాయో దయచేసి మంత్రిగారు ఆలోచించి యికముందు అయినా అటువంటి G O లు expire కాకముందే అవి extend చేయడమో, లేక close చేయడమో ఆలోచిస్తారా?

శ్రీ ఎమ్ నరసింగరావు —యిదే ఆలోచిస్తున్నాము ఈ కష్టాలు లేకుండా ఉండవలెనని, త్వరగా జరగవలెనని ఆలోచిస్తున్నాము

*Vaccine for the Polio disease in Vijayawada*

294—

*479 Q—*Sri Kasi Reddy [Put by Sri S Vemayya)* - Will the hon Minister for Health & Medical be pleased to state

whether the Government propose to supply, free of charge the vaccine for the Polio disease which is prevalent in the Vijayawada area?

*The Minister for Health and Medical (Sri P V G Raju)* - Government have supplied free of cost oral Polio Vaccine to twenty centres that were opened in Vijayawada Municipal area

శ్రీ పి వి బాపయ్య (తిరువూరు) — విజయవాడకు supply చేస్తున్నారు అయితే కృష్ణాజిల్లాలో చాల గ్రామాలలో ఈ వ్యాధి వ్యాపించి బాధపడుతున్నట్లుగా రిపోర్టులు వస్తున్నాయి ముఖ్యంగా తిరువూరు తాలూకాలో

*మిస్టర్ స్పీకర్* — విజయవాడ మాటే యిప్పుడు ఉన్నది

*Sri P V G Raju* — The Polio Epidemic has been brought under control in the whole State There is no question of polio being in existence now in an epidemic form

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — సత్తెనపల్లిలో 5 కేసులు ఉన్నాయని report చేశాము తరువాత Assistant District Health Officer వచ్చి ఉన్నవని చెప్పారు మందులుకూడ యిస్తున్నారు

*మిస్టర్ స్పీకర్* — అయిదు ఉంటే control క్రింద ఉన్నట్లేనేమో

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఒక ఊళ్ళో అయిదు వచ్చేటట్లయితే కొంపలు మునిగినట్లే

*Srı P V G Raju* - Ihe epidemic has been brought under control There will be polio in existence somewhere when there are 5 million people in Andhra Prade h What I am saving is that the disease in an epidemic form is under control

శ్రీ పేట బాపయ్యా — ఒకసారి వచ్చినవాళ్ళకే మళ్ళీ వస్తున్నది వాళ్ళకే యిస్తున్నారు ఇతరులకు యివ్వటంలేదు అటువంటప్పుడు అది ఎట్లా సాధ్యం అవుతుంది ?

*Srı P V G Raju* - You will have to give two doses One mo ıth after the first dose is given, the same child has to be given another does Otherwise, there is no use

## *House-sıtes for the Harıjans of Chınabondapallı Vıllage*

295—

*510 Q —*Srı P Gunnayya (Petapatnam - Reserved)* - Will the hon Mınıster for Socıal Welfaıe be pleased to state

(*a*) whether the Government are taking steps for the assignment of House-sites foı the Harijans of Chınabondapallı village, Parvathipuıam taluk, Srikakulam dıstrıct, and

(*b*) ıf so, when ?

*The Mınısterfor Socıal Welfare (Smt Masooma Begum)* (a) Not yet as the matter is sub judice

(b) Does not arise

మిస్టర్ స్పీకర్ — ఆ స్థలానికి వ్యాజ్యం వేశారట Court of Law లో ఉన్నదట

శ్రీ పి గున్నయ్యా — 4 సంవత్సరాలనుంచి కోర్టులో దావా నడుస్తుంది సగం భూమి ప్రభుత్వంవారు తీసుకున్నారు హరిజనుల కొరకు యివ్వడానికి సగం భూమికి దావా నడుస్తున్నది హెచ్చు డబ్బు యిచ్చినప్పటికీ ఆ రైతులు పుచ్చుకోకుండా court లో deposit కట్టినప్పుడు ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని హరిజనులకు యివ్వడానికి Provision ఉన్నది అంటున్నారు అలాంటప్పుడు ఆ భూమి ఎందుకు తీసుకోకూడదు ?

*Mr Speaker* Subject to the final decision with regard to payment of compensation can the Government not take immediate possession of land and distribute it among the Harijans under the emergency sections of the Land Acquisition Act? Government may kindly examine it

*Smt Masooma Begum* Yes.

### Accident to the Labourers working on the Bridge over River Godavari at Bhadrachalam

296—

*297 Q —*Smt P Vani Ramana Rao (Bhadrachalam-Reserved)* -Will the hon Minister for Agriculture, Labour and Forests be pleased to state

(a) whether it is a fact that in January, 1961, two labourers, working on the bridge over River Godavari at Bhadrachalam met with accident,

(b) whether any compensation was paid to their families, and

(c) if so how much?

*The Minister for Agriculture and Labour (Sri N Ramachandra Reddy)* —(a) Yes, Sir

(b) & (c) In respect of the fatal accident a sum of Rs Rs 4 000/- has been deposited by the contractor for payment to the dependants of the deceased workmen In respect of non-fatal accident, no compensation amount is reported to have been deposited so far

శ్రీ బసవ మానయ్య — మొన్ననే కొందరికి యివ్వనట్లుగా చెప్పినారు అందరికీ యిచ్చినారా? దెబ్బలు తాకినవాళ్ళకు కొందరికి యివ్వలేదా?

శ్రీ యన్ రామచంద్రారెడ్డి —ఇద్దరే ఉన్నారు ఇద్దరిలో ఒకరికి యిచ్చినారు. ఇంకొకరికి ఎందుకు యివ్వలేదు అని Commissioner of Workmen Compensation వారు Divisional Engineers కు వ్రాసారు అతను అంగవిహీనుడు అయినాడా, లేకపోతే ఏ పరిస్థితిలో ఉన్నాడు? compensation యివ్వవలసి వస్తుందా, ఏమిటి సమాచారము? తొందరగా చర్య గైకొనవలెనందని వ్రాసి పంపించారు

### Taccavi loans for the purchase of Oil Engines and Pumpsets

297—

*412 Q —*Sri K Ramachandra Reddy* Will the hon Minister for Agriculture, Labour and Forests be pleased to state:

(a) whether it is a fact that taccavi loans for the purchase of Pumpsets and Oil Engines are being sanctioned subject to the compulsory stipulation that the recipients should

purchase the said machines manufactured by the firms prescribed by the Government,

(*b*) the names of the local companies deleted from the Government list, and

(*c*) the reasons for the deletion of the same?

*Sri N Ramachandra Reddy* –(a) Yes, Sir

(b) Nil

(c) Does not arise

### *Employment Exchange at Vizianagaram*

298—

*736 Q — *Sri G Suryanarayana* (*Gajapathinagaram-Reserved*) Will the hon Minister for Agriculture, Labour and Forest be pleased to state

(*a*) whether any proposal is under consideration of the Government to start an Employment Exchange at Vizianagaram and

(*b*) if so, when?

*Sri N Ramachandra Reddy* —(a) No, Sir

(b) Does not arise

### *Manufacture of the mixture forms of Chemical and other fertilisers*

299—

*812 Q —*Sri P Bapayya* —Will the hon Minister for Agriculure, Labour and Forests, be pleased to state

(*a*) the number of petitions received by the Government during 1960–61 requesting for the issue of licenses for manufacturing the mixture forms of chemical and other fertilisers,

(*b*) the number of them received from the Co-operative Societies,

(*c*) the number of licences issued during 1960–61, and

(*d*) the number of the said licenses issued for the Co-opertive Societies?

*Sri N Ramachandra Reddy* –(a) 129

(b) 4

(c) 11

(d) 2

శ్రీ పేట బాపయ్య — మార్కెటింగ్ సొసైటీస్‌కుకూడా యీ రసాయనిక ఎరువులు తయారు చేయడానికి లైసెన్సు యిస్తున్నారా ఆ విధంగా కృష్ణా జిల్లాలోని మార్కెటింగ్ సొసైటీవారు దరఖాస్తు పెట్టుకున్నారు ఆ దరఖాస్తు ప్రభుత్వ ఆలోచనలో వుందా ?

శ్రీ యస్ రామచంద్రారెడ్డి — District marketing Socities కు లైసెన్సులు యివ్వాలనే ప్రభుత్వం ఆలోచిస్తున్నది ఇంకా తుది నిర్ణయం గైకొనలేదు

శ్రీ కె ఎల్ నరసింహారావు — ఈ రసాయనిక ఎరువులు తయారు చేయడంలో కలపవలసిన ప్రపోర్షన్స్ కలుపకుండా అమోనియం సల్ఫేటును బ్లాకు మార్కెట్‌లో చాలా పెద్దఎత్తున అమ్ముకుంటున్నట్లు తెలుస్తున్నది దానికి సంబంధించి ప్రభుత్వానికేమైనా రిపోర్ట్సు వచ్చాయా వస్తే ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి — చాలా రిపోర్ట్సు వచ్చాయి కొన్ని పరిశీలించిన తరువాత కాన్సిల్ చేయడం జరిగింది ఈ మధ్య surprise checks చేయాలని నిర్ణయించడమైనది అక్కడ samples తీసుకుని వాటిని analyse కిస్తున్నారు అది పూర్తి అయిన తరువాత తీసుకొనవలసిన చర్యలు ప్రభుత్వం తప్పకుండా తీసుకుంటుంది

### *Leather Stitching Centres at Podili and Darsi*

300—

*197 (1195) Q.—*Sri S. Kasi Reddy* [*Put by Sri S Vemayya*] —Will the hon. Minister for Small Scale and Cottage Industries and Excise be pleased to state

(a) whether the Government propose to start Leather Stitching Centres at Podili and Darsi in Nellore district - and

(b) if so, the estimated expenditure therefor?

*The Minister for Small Scale and Cottage Industries and Excise (Sri K Lakshman Bapuji)* —(a) No such proposals have been received.

(b) Does not arise in view of answer to item (a) above

శ్రీ యస్ వేమయ్య - నెల్లూరు జిల్లాలో యిటువంటి సెంటర్సు ఏర్పాటు చేసే ప్రపోజల్ వుందా వుంటే ఎక్కడో ఏర్పాటు చేద్దామనుకుంటున్నారు అందుకు కేంద్రం ఏమైనా డబ్బు యిచ్చిందా!

శ్రీ కె లక్ష్మణ్ బాపూజీ — నెల్లూరు జిల్లాలో ఎక్కడెక్కడ ఏర్పాటు చేసేది నా వద్ద సమాచారం లేదు ఇది దర్శి బ్లాకుకు సంబంధించినది దర్శి బ్లాకుకు సంబంధించి 68 వేలకు ప్రొవిజన్ వుంది దానిని వుపయోగించుకుని చాలా చిన్న పరిశ్రమలు స్థాపించామని పంపించారు ఈ సెంటర్ను స్థాపించమని కూడా వారు అడిగినారు దాని ఎస్టిమేటెడ్ కాస్ట్ 11 వేలు అయింది ఆ 11 వేల రూపాయలు ఇప్పుడు వారివద్దలేవు అది మీట్ అవుతాయనగానే శాంక్షన్ చేయబడుతుంది ఇది దర్శిబ్లాకుకు సంబంధించిన సమాచారం ఇతర బ్లాక్సుకు సంబంధించిన వివరాలు నా వద్ద లేవు